Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 45] AMARAVATI, WEDNESDAY, 27[th] SEPTEMBER, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 27[th] September, 2023.

### L. A. Bill No. 45 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH GOODS AND SERVICES TAX ACT, 2017.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Act, 2023. Short Title and commencement.

(2) It shall come into force on such date as the Andhra Pradesh Government may, by notification in the Official Gazette, appoint:

Provided that different dates may be appointed for different provisions of this Act and any reference in any such provision to the commencement of this Act shall be construed as a reference to the coming into force of that provision.

Amendment of section 2. Act No. 16 of 2017.

2. In the Andhra Pradesh Goods and Services Tax Act, 2017 (hereinafter referred to as the principal Act), in section 2,—

(a) after clause 80, the following clauses shall be inserted, namely:—

'(80A) "online gaming" means offering of a game on the internet or an electronic network and includes online money gaming;

(80B) "online money gaming" means online gaming in which players pay or deposit money or money's worth, including virtual digital assets, in the expectation of winning money or money's worth, including virtual digital assets, in any event including game, scheme, competition or any other activity or process, whether or not its outcome or performance is based on skill, chance or both and whether the same is permissible or otherwise under any other law for the time being in force;'.

(b) after clause (102), the following clause shall be inserted, namely:—

'(102A) "specified actionable claim" means the actionable claim involved in or by way of—

(i) betting;

(ii) casinos;

(iii) gambling;

(iv) horse racing;

(v) lottery; or

(vi) online money gaming'.

(c) in clause (105), the following proviso shall be inserted at the end, namely:

"Provided that a person who organises or arranges, directly or indirectly, supply of specified actionable claims, including a person who owns, operates or manages digital or electronic platform for such supply, shall be deemed to be a supplier of such actionable claims, whether such actionable claims are supplied by him or through him and whether consideration in money or money's worth, including virtual

digital assets, for supply of such actionable claims is paid or conveyed to him or 'through him or placed at his disposal in any manner, and all the provisions of this Act shall apply to such supplier of specified actionable claims, as if he is the supplier liable to pay the tax in relation to the supply of such actionable claims."

(d) after clause (117), the following clause shall be inserted, namely:-

'(117A) "virtual digital asset" shall have the same meaning as assigned to it in clause (47A) of section 2 of the Income-tax Act, 1961;'.

3. In the Principal Act, in section 24 ,— Central Act No. 43 of 1961. Amendment of section 24.

(a) in clause (xi), the word "and" occurring at the end, shall be omitted;

(b) after clause (xi), the following clause shall be inserted, namely:—

"(xia) every person supplying online money gaming from a place outside India to a person in India; and".

4. In the principal Act, in Schedule III, in paragraph 6, for the words "lottery, betting and gambling" the words "specified actionable claims" shall be substituted. Amendment of Schedule III

5. The amendments made under this Act shall be without prejudice to provisions of any other law for the time being in force, providing for prohibiting, restricting or regulating betting, casino, gambling, horse racing, lottery or online gaming. Transitory provision.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Goods and Services Tax Council (GST Council) in its 50th and 51st meetings considered representation from various associations on the issues regarding taxability of Casinos, Horse Racing and Online Gaming and recommended to make certain amendments in the Central Goods and Services Tax Act, 2017 (Act No. 12 of 2017) to provide clarity regarding taxability of Casinos, Horse Racing and Online Gaming.

In order to maintain uniformity in the implementation of the Act, necessary amendments need to be carried out in the Andhra Pradesh Goods and Services Tax Act, 2017 (Act No. 16 of 2017), which provides for levy and collection of Taxes on Intra State supply of Goods and Services by the State Government. The levy of tax under this act does not conflict the interest of prohibition of the activities referred to in The Andhra Pradesh of Gaming Act 1974 (Act 27 of 1974) as the same is governed by transitory provision in the proposed amendment.

The proposed the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023, inter alia, provides to—

(i) define the expressions "online gaming", "online money gaming", "specified actionable claim" and "virtual digital asset";

(ii) insert a proviso in the definition of "supplier" to provide clarity regarding "supplier" in case of supply of "specified actionable claim";

(iii) substitute "specified actionable claim" in paragraph 6 of Schedule III of the Act, for the present entries "lottery, betting and gambling", so as to provide clarity regarding taxability of actionable claims involved in or by way of casinos, horse racing and online gaming; and

(iv) insert a new clause in section 24 of the Act, to provide for mandatory registration of the person for supplying online money gaming, from a place outside India to a person in India.

The Bill seek to achieve the above objectives.

**BUGGANA RAJENDRANATH,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Skill Development &*
*Training and Legislative Affairs.*

## FINANCIAL MEMORANDUM

The proposed Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023 amends the provisions of Sections 2, 24 and Schedule III. These changes provide clarity regarding taxability of Casinos, Horse Racing and Online Gaming. It does not change the rates of GST, and also does not involve any recurring or non-recurring expenditure from the consolidated fund of the State.

**BUGGANA RAJENDRANATH,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Skill Development &*
*Training and Legislative Affairs.*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**BUGGANA RAJENDRANATH,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Skill Development &*
*Training and Legislative Affairs.*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Skill Development*
*& Training and Legislative Affairs.*

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 27వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2023లోని 45వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను (రెండవ సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

అయితే, ఈ చట్టములోని వేరువేరు నిబంధనల కొరకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును మరియు ఈ చట్టము ప్రారంభమునకు ఏదేని అట్టి నిబంధనలోని ఏదేని నిర్దేశము, ఆ నిబంధన అమలులోనికి వచ్చుటకు నిర్దేశముగా అన్వయించుకొనబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2017లోని 16వ చట్టము.

2\. ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,-

(ఎ) ఖండము (80) తరువాత ఈ క్రింది ఖండములను చొప్పించవలెను, అవేవనగా:-

(80ఏ) "ఆన్‌లైన్ జూదము" అనగా అంతర్జాలము లేదా ఎలక్ట్రానిక్ వ్యవస్థపై జూదమును నిర్వహించుట అని అర్థము మరియు ఇందులో ఆన్‌లైన్ డబ్బు జూదము చేరియుండును;

'(80బీ) "ఆన్‌లైన్ డబ్బు జూదము" అనగా ఆట, పథకము, పోటీ లేక ఏదేని ఇతర కార్యకలాపము లేక ప్రక్రియతో సహా ఏదేని అంశములో, నైపుణ్యము, అవకాశము లేదా రెండింటిపై దాని ఫలితము లేదా నిర్వహణ ఆధారపడి ఉన్ననూ లేక లేకున్ననూ మరియు ప్రస్తుతము అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనము క్రింద అనుమతించదగినదైనా లేదా ఇతర విధముగానైనా వర్చువల్ డిజిటల్ ఆస్తులతో సహా డబ్బు లేదా డబ్బు విలువను గెలిచెదమని ఆశిస్తూ ఆటగాళ్ళు చెల్లించు లేదా డిపాజిట్ చేయు ఆన్‌లైన్ జూదము అని అర్థము;'

(బి) ఖండము (102) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

'(102ఏ) "నిర్దిష్ట చర్య తీసుకొనదగిన క్లైయిమ్" అనగా ఈ క్రింది వాటిలో లేదా వాటి ద్వారా ప్రమేయం కలిగియున్నట్టి చర్య తీసుకొనదగిన క్లైయిము అని అర్థము-

(i) పందెం ఒడ్డటం;

(ii) క్యాసినోలు;

(iii) జూదము;

(iv) గుర్రపు పందెం;

(v) లాటరీ; లేదా

(vi) ఆన్‌లైను డబ్బు జూదం.".

(సి) ఖండము (105)లో చివరన ఈ క్రింది వినాయింపును చొప్పించవలెను, అదేదనగా:-

"అయితే, అట్టి సరఫరా కొరకు డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫామ్‌ను కలిగియున్నట్టి, నడుపునట్టి లేదా నిర్వహించునట్టి వ్యక్తితో సహా, నిర్దిష్ట చర్యతీసుకొనదగిన క్లెయిముల సరఫరాను ప్రత్యక్షముగా లేక పరోక్షముగా నిర్వహించునట్టి లేదా ఏర్పాటు చేయునట్టి వ్యక్తి, అట్టి చర్యతీసుకొనబడదగిన క్లెయిములు అతనిచే లేదా అతని ద్వారా సరఫరా చేయబడిననూ మరియు అట్టి చర్య తీసుకొనబడదగిన క్లెయిములను సరఫరా చేయుట కొరకు వర్చువల్ డిజిటల్ ఆస్తులతోసహా డబ్బు లేక డబ్బు రూపములో ప్రతిఫలము అతనికి లేదా అతని ద్వారా చెల్లించబడిననూ లేదా అందజేయబడిననూ లేదా ఏదేని రీతిలో వినియోగించుటకు అతని వద్ద ఉంచబడిననూ, అట్టి చర్య తీసుకొనబడదగిన క్లెయిముల సరఫరాదారుగా భావించబడవలెను మరియు ఈ చట్టములోని అన్ని నిబంధనలు, అట్టి చర్య తీసుకొనబడదగిన క్లెయిముల సరఫరాకు సంబంధించి పన్ను చెల్లించుటకు బద్ధులైన సరఫరాదారుగా భావించి అట్టి సరఫరాదారుకు వర్తింపచేయనగును;"

(డి) ఖండము (117) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

1961లోని 43వ కేంద్ర చట్టము.

'(117ఎ) "వర్చువల్ డిజిటల్ ఆస్తి" ఆదాయ పన్ను చట్టము, 1961లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (47ఎ)లో దానికి ఒసగబడిన అదే అర్థమును కలిగియుండవలెను'.

24వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 24వ పరిచ్ఛేదములో,-

(ఎ) ఖండము (xi)లో చివరన ఉన్న "మరియు" అను పదమును వదిలివేయవలెను;

(బి) ఖండము (xi) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

"(xiఎ) భారతదేశము బయట ప్రాంతము నుండి భారతదేశములోని వ్యక్తికి ఆన్‌లైన్ డబ్బు జూదమును సరఫరాచేయు ప్రతియొక వ్యక్తి; మరియు".

అనుసూచి III కు సవరణ.

4. ప్రధాన చట్టముకు గల అనుసూచి III-లోని 6వ పేరాగ్రాఫులో "లాటరీ, పందెం ఒడ్డుట మరియు జూదము" అను పదములకు బదులుగా "నిర్దిష్ట చర్య తీసుకొనబడదగు క్లెయిములు" అను పదములను ఉంచవలెను.

సంధికాలపు నిబంధన.

5. ఈ చట్టము క్రింద చేయబడిన సవరణలు, పందెము ఒడ్డుట, క్యాసినో, జూదము, గుర్రపు పందెము, లాటరీ లేక ఆన్‌లైన్ జూదమును నిషేధించుట లేక పరిమితి చేయుట లేక నియంత్రించుట కొరకు నిబంధించుచూ ప్రస్తుతం అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనములోని నిబంధనలకు భంగం కలుగకుండా ఉండవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

క్యాసినోలు, గుర్రపు పందెం మరియు ఆన్‌లైన్ జూదంపై పన్ను విధింపుకు సంబంధించిన అంశాలపై వివిధ అసోసియేషన్ల నుండి అందిన విజ్ఞాపనను, వస్తువులు మరియు సేవల పన్ను కౌన్సిలు (జిఎస్‌టి కౌన్సిలు) తన 50వ మరియు 51వ సమావేశములలో పరిశీలించింది మరియు క్యాసినోలు, గుర్రపు పందెం మరియు ఆన్‌లైన్ జూదంపై పన్ను విధింపుకు సంబంధించి స్పష్టతను ఇవ్వడానికి కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 12వ చట్టము)లో కొన్ని సవరణలను చేయాలని సిఫారసు చేసింది.

చట్టాన్ని అమలు చేయడంలో ఒకే విధానాన్ని అవలంబించడానికిగాను, రాష్ట్ర ప్రభుత్వం, వస్తువులు మరియు సేవల అంతర్ రాష్ట్ర సరఫరాపై పన్నులను విధించుటకు మరియు వసూలు చేయుటకు వీలు కల్పించే అవసరమైన సవరణలను ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 16వ చట్టము)లో చేయవలసిన అవసరమున్నది. ఆంధ్రప్రదేశ్ జూదముల చట్టము, 1974 (1974లోని 27వ చట్టము)నకు ప్రతిపాదించిన సవరణలోని తాత్కాలిక నిబంధన ద్వారా ఇది నిర్వహించబడుతున్నందున, ఈ చట్టము క్రింద పన్ను విధించుటను, అందులో పేర్కొన్న కార్యకలాపాల నిషేధ హితముతో విభేదించదు.

ప్రతిపాదిత ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను (రెండవ సవరణ) బిల్లు, 2023, ఇతర విషయాలతో పాటు-

(i) "ఆన్‌లైన్ జూదము", "ఆన్‌లైన్ డబ్బు జూదము", "నిర్దిష్ట చర్య తీసుకొనబడదగిన క్లెయిము" మరియు "వర్చువల్ డిజిటల్ ఆస్తి" అను పదజాలములను నిర్వచించుటకు;

(ii) "నిర్దిష్ట చర్య తీసుకొనబడదగిన క్లెయిము" సరఫరా విషయంలో "సరఫరాదారు"కు సంబంధించి స్పష్టతను ఇవ్వడానికై "సరఫరాదారు" నిర్వచనములో ఒక వినాయింపును చొప్పించుటకు;

(iii) క్యాసినోలు, గుర్రపు పందెం మరియు ఆన్‌లైన్ జూదంలో లేక వాటి ద్వారా ప్రమేయం కలిగియున్న చర్య తీసుకొనబడదగిన క్లెయిముల పన్ను విధింపుకు సంబంధించి స్పష్టత నివ్వడానికిగాను ప్రస్తుత నమోదులు "లాటరీ, పందెం ఒడ్డుట మరియు జూదము"ల కొరకు ఈ చట్టములోని అనుసూచి III–లో 6వ పేరాగ్రాఫులో "నిర్దిష్ట చర్య తీసుకొనబడదగు క్లెయిము"ను ఉంచుటకు; మరియు

(iv) భారతదేశంలోని బయటి ప్రదేశం నుండి భారతదేశంలోని వ్యక్తికి ఆన్‌లైన్ డబ్బు జూదంను సరఫరా చేయుటకై వ్యక్తి యొక్క తప్పనిసరి రిజిస్ట్రేషనుకు వీలు కల్పించుటకుగాను చట్టంలోని 24వ పరిచ్ఛేదములో ఒక కొత్త ఖండమును చొప్పించుటకు-

వీలు కల్పిస్తుంది.

పై ఉద్దేశాలను సాధించడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తుంది.

బుగ్గన రాజేంద్రనాథ్

ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

ఆర్థిక వివరణ

ప్రతిపాదిత ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను (రెండవ సవరణ) బిల్లు, 2023, 2, 24 పరిచ్ఛేదములలోని నిబంధనలను మరియు అనుసూచి III–ను సవరిస్తుంది. ఈ మార్పులు, క్యాసినోలు, గుర్రపు పందాలు మరియు ఆన్‌లైన్ జూదముపై పన్ను విధింపుకు సంబంధించి స్పష్టతనిస్తాయి. ఇది జిఎస్‌టి రేట్లను మార్చదు. మరియు రాష్ట్ర సంచిత నిధి నుండి ఏదేని ఆవృత లేదా అనావృత వ్యయంపై ప్రమేయం చూపదు.

బుగ్గన రాజేంద్రనాథ్,
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారములు శాఖ మంత్రి.

### ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

బుగ్గన రాజేంద్రనాథ్,
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారములు శాఖ మంత్రి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను (రెండవ సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్,
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారములు శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.